సూర్య
చిత్తూరు జిల్లా | తిరుపతి జిల్లా
ఆదివారం | 14 జనవరి 2024 | పేజీలు 8

# భోగ భాగ్యాల నిచ్చే భోగి పండుగ



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్ :** ఆంధ్రులు పెద్ద పండుగగా జరుపుకునే మూడు రోజుల సంక్రాంతి పండుగలో మొదటి రోజును భోగి అంటారు. భోగి పండుగ సాధారణంగా జనవరి 13 లేదా జనవరి 14 తేదీలలో వస్తుంది. దక్షిణాయనంలో సూర్యుడు రోజు రోజుకి భూమికి దక్షిణం వైపుగా కొద్ది కొద్దిగా దూరమవుతూ దక్షిణ అర్ధగోళంలో భూమికి దూరం అవుట వలన భూమిపై బాగా చలి పెరుగుతుంది. ఈ చలి వాతావరణాన్ని తట్టుకునేందుకు ప్రజలు సెగ కోసం భగ భగ మండే చలి మంటలు వేసుకునేవారు, ఉత్తరాయణం ముందు రోజుకి చలి విపరీతంగా పెరగడం ఈ చలిని తట్టుకునేందుకు భగ భగ మండే మంటలు అందరు వేయటం వలన ఈ రోజుకు భోగి అనే పేరు వచ్చింది. సంక్రాంతి ముచ్చటైన పండుగ. చిన్నాపెద్దా అందరూ కలిసి ఆనందంగా జరుపుకునే వేడుక. మూడు రోజుల పాటు జరిగే సంక్రాంతి పండుగ కొత్త ఆనందాలను మోసుకొస్తుంది. భోగి, సంక్రాంతి, కనుమ.. ఇలా మూడు రోజులు ప్రతి ఇంటా సంతోషమే. తొలి రోజు జరుపుకొనే భోగి పండుగకు ప్రత్యేకత ఉంది. భగ అనే పదం నుంచి భోగి వచ్చిందంటారు పెద్దలు. దక్షిణాయనానికి చివరి రోజుగా భోగిని

మిగతా 2 లో

# సంక్షేమ రాష్ట్రాన్ని సంక్షోభ రాష్ట్రంగా చేసిన జగన్

**- మాజీ మంత్రి అమర్**



**పలమనేరు, మేజర్‌న్యూస్:** సంక్షేమంతో పాటు అభివృద్ధి దిశగా పరిగెడుతున్న రాష్ట్రాన్ని సంక్షోభంలోకి ఘనత జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందని మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి పేర్కొన్నారు. పలమనేరు మండలంలోని టీ. ఒడ్డురు పంచాయితీ పరిధిలో శనివారం ఆయన ఇంటింటికి తెలుగుదేశం, బాబు షూరిటీ భవిష్యత్తుకు కార్యక్రమంలో భాగంగా పర్యటించారు. ఈ సందర్భంగా టీ.వడ్డూరు పంచాయతీ కేంద్రంలో పార్టీ జెండా ఆవిష్కరణ అనంతరం ఆయన ప్రసంగించారు. పన్నుల బాదుడుతో రాష్ట్ర ప్రజల రక్తాన్ని పీల్చుతూ కూడా మిమ్మల్ని ఉద్ధరిస్తున్న అని చెప్పుకునే మాయగాడు జగన్ అని అన్నారు. పండుగ కానుక కట్, అన్నా క్యాంటీన్ కట్, పెళ్ళికానుక,చంద్రన్న బీమా, రైతు సబ్సిడీలు,దళిత, బీసీ పథకాలు లాంటి వందకు పైగా సంక్షేమ కార్యక్రమాలు రద్దు చేశారన్నారు. జగన్ పాలనలో ప్రధాన బాధితులు యువతనేనన్నారు. ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ అని నిరుద్యోగంలో రాష్ట్రాన్ని టాప్‌లో

మిగతా 2 లో







పండుగల్లో జాడ కనిపించని దూ..దూ బసవన్నలు

వినిపించని హరిదాసుల కీర్తనలు

ఎగరని పందెం కోళ్లు

పిండి వంటలకు దూరం



# సంక్రాంతి అంతా 'భ్రాంతే'











**వెదురుకుప్పం,మేజర్ న్యూస్:** కరోనా రక్కసి ప్రజల పై పంజా విసరడంతో ప్రపంచం అంతా గజగజలాడిపోయింది. పండుగలు,పబ్బాలకు ప్రజలను దూరం చేసింది. దీంతో పాటు సంక్రాంతి పండుగ శోభ రాను రాను మసకబారుతోంది. సంక్రాంతి పండుగ అంటేనే చెవులు కోసుకునే రోజులు నానాటికి కనమరుగవుతున్నాయి. సంవత్సరంలో ఏకంగా మూడు రోజులు వరుస పండగలు రావడం,ప్రతి గ్రామంలో పండుగ వాతావరణం చోటు చేసుకునేది. హరినామ కీర్తనలు హరిదాసులు వినిపించే వారు కరువయ్యారు. తెల్లవారేసరికి ప్రతి గుమ్మం ఎదుట సన్నాయిలతో దూ....దూ బసవన్నలు ప్రత్యక్షం అయ్యేవారు.ఇంటి గుమ్మం ఎదుట ఆవుపేడతో గొబ్బెమ్మలను మహిళలు అందంగా తీర్చిదిద్దడం, మూడు రోజులు ఇళ్లల్లో అందమైన ముగ్గులతో మహిళలు మునిగి తేలడం, వీధులంతా పోటీలతో కూడిన అందమైన ముగ్గులు వేయడం, ప్రతి గ్రామ పొలిమేరల్లో నల్లేరు, తంగేడు పూలు,పిండి పూలు, మామిడి ఆకుల తో కూడిన ద్వారాలు ఏర్పాటు చేయడం, చిన్న పెద్దలు కొత్త బట్టలతో మూడు రోజులు కనిపించడం, సుదూర ప్రాంతాలనుండి స్థిరపడినవారు సైతం తమ సొంత గ్రామాలకు చేరుకొని పండుగలు చేసుకోవాలని రావడం పరిపాటి.పశువులకు కొమ్ములు చెక్కి రంగులు వేయడం,కొన్ని ప్రాంతాలలో కోడి పందాలు నిర్వహించి సంక్రాంతి పండుగను చాటి చెప్పే వారు.మూడు రోజులు పల్లెలు అంతా పండుగ వాతావరణంలో

మిగతా 2 లో

# సంక్రాంతి - అంతా 'బ్రాంతే'

కళకళలాడుతూ ఉండేవి. మారిన పరిస్థితులు యువతలో మార్పు రావడం పాశ్చాత్య దేశాల సంస్కృతులను ఆపాదించడం గ్రామాల్లో సంక్రాంతి పండుగ వాతావరణం సన్నగిల్లుతోంది. పండగ నెల పెట్టింది అనగానే ప్రతి రైతు తమ కుటుంబంలోని కుటుంబీకులకు కొత్త బట్టలు కొనుగోలు చేయడంలో మునిగిపోయేవారు. బట్టలు కుట్టించుకోవడానికి దర్జీల ఇంటి ఎదుట కాపుకాసే వారు. తెల్లవారుజామున గ్రామాల్లో భజన కార్యక్రమాలతో మునిగిపోయేవారు. తెల్లవారేసరికి వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యేవారు. మంచుకు దుప్పట్లు కప్పుకుని పొలాల వద్దకు వెళ్లి వరి పైరుకు నీరు పెట్టి ఇంటికి చేరుకోవడం రైతులకు పండుగ నెలలో ఎంతో ఆనందాన్ని ఇచ్చేదని పెద్దలు చెప్పేవారు. సంక్రాంతి పండుగల్లో మొదటిరోజు భోగి మంటలను పెద్ద ఎత్తున వేస్తారు. చిన్న, పెద్దలు వ్యవసాయపు పొలాల వద్దకు వెళ్లి సేకరించిన చెత్తను, పెద్ద పెద్ద మొక్కలను సేకరించి ఇంటి వద్ద దాచేవారు. వాటిని భోగి మంటలు వేసి సంతోషాన్ని వ్యక్తం చేసేవారు. మకర సంక్రాంతి రోజున పితృదేవతలకు సంతర్పణ వదలడం పరిపాటి. మూడవరోజు సూర్య పొంగల్ పెట్టి నమస్కారాలు చేసుకునేవారు. సాయంత్రం గ్రామ పొలిమేరల్లో ఉన్న ఆలయాలకు వెళ్లి పొంగళ్లు పెట్టి తమ భక్తిని చాటిచెప్పేవారు. అదే రోజు పశువులను అందంగా తీర్చిదిద్ది పందాలను నిర్వహించేవారు. మరికొన్ని ప్రాంతాల్లో నాలుగో రోజు గ్రామాల్లో ఉన్న దేవతలకు, దేవుళ్లకు పొంగళ్ళు పెట్టి వైభవంగా పండుగను జరుపుకొనేవారు. సంక్రాంతి పండుగ నాలుగు రోజులు కుటుంబీకులతో ఆనందంగా గడిపి తిరిగి తాము చేస్తున్న ఉద్యోగాలకు మరియు ఉపాధి పనులకు వెళ్లాలంటే అయిష్టంగానే వెళుండేవారు. ఇంత సాంప్రదాయాలకు నిలయమైన సంక్రాంతి పండుగ రాను రాను ఉనికి కోల్పోతుంది. తరతరాల నుండి సంక్రాంతి పండుగ అంటే సంబరాలతో కూడుకున్న పండుగ అర్థం తెచ్చేవిధంగా భావితరాలకు స్ఫూర్తినిచ్చే విధంగా అందరూ కలిసిమెలిసి పండుగలను వైభవంగా జరుపుకోవాలని పూర్వీకులు, పెద్దలు తెలియజేస్తున్నారు.

# సంక్షేమ రాష్ట్రాన్ని సంక్షోభ రాష్ట్రంగా చేసిన జగన్

నిలిపారని ఎద్దేవా చేశారు. మద్యపాన నిషేధమని మహిళలను నమ్మించి నిషేధం చేయకపోగా ఏకంగా సొంత బ్రాండ్స్ ని పెట్టి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని విమర్శించారు. ఒకరి వల్ల ఒక రాష్ట్రం, ఒక తరం, కోట్ల మంది ప్రజలు ఇంతకు నష్టపోయిన సందర్భం దేశంలో మరెక్కడా లేదని ప్రజా వేదిక కూల్చివేతతో పాలన మొదలుపెట్టి రాష్ట్రాన్ని అన్ని విధాల కూల్చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. మనందరి భవిష్యత్తు బాగుండాలంటే అది బాబు తోనే సాధ్యమని వచ్చే ఎన్నికల్లో టిడిపిని గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగరాజు రెడ్డి, గణేష్, స్వతంత్ర బాబు, జగదీష్ నాయుడు, రామూర్తి నాయుడు, సెల్వరాజ్, కుమార్, రవీంద్ర రెడ్డి, జగపతి మరియు జనసేన నాయకులు దిలీప్, నాగరాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# భోగ భాగ్యాల నిచ్చే భోగి పండుగ

భావిస్తారు. అందుకే దక్షిణాయనంలో పడ్డ కష్టాలు, బాధలను భోగి మంటల రూపంలో అగ్ని దేవుడికి సమర్పించి రాబోయే ఉత్తరాయణ కాలంలో సుఖసంతోషాలను ప్రసాదించాలనే పరమార్థమే భోగి పండుగ విశిష్టత.

## మొదటి పేజీ తరువాయి

**పాతకు స్వస్తి...కొత్తకు ఆహ్వానం :** భోగి నాడు తెల్లవారుజామునే లేచి భోగిమంటలు వేయడం ఆనవాయితీ. ఆవు పేడతో తయారైన పిడకలు, మామిడి, రావి, మేడి చెట్ల అవశేషాలు, తాటాకులు లాంటివి భోగి మంటల్లో వేస్తారు. అంతేకాదు ఇంట్లోని పాత వస్తువులను కూడా భోగి మంటల్లో వేస్తుంటారు. అంటే పనికిరాని చెత్త ఆలోచనలకు స్వస్తి పలికి.. కొత్తమార్గంలోకి పయనించాలని దీని అర్థం. దక్షిణాయనం నుంచి ఉత్తరాయణం ప్రారంభం కానుండటంతో కాలంతో వచ్చే మార్పులను ఆహ్వానించడానికి సిద్ధంగా ఉండాలని బోధించేదే భోగి పండుగ. బోగి పండుగ లేదా భోగి అనేది పొంగల్ మొదటి రోజు ఇంద్రుడు పంటల సమృద్ధి కోసం పూజించబడతాడు, తద్వారా భూమికి పుష్కలంగా మరియు శ్రేయస్సును తెస్తుంది. కాబట్టి ఈ రోజును ఇంద్రుడు అని కూడా అంటారు. భోగి రోజున ప్రజలందరూ తమ ఇళ్లను పై నుండి క్రిందికి శుభ్రం చేస్తారు మరియు అవాంఛిత వస్తువులన్నింటినీ సేకరిస్తారు. ఈ రోజు గృహ కార్యకలాపాలకు మరియు కుటుంబ సభ్యులతో కలిసి ఉండటానికి ఉద్దేశించబడింది. ధనవంతుల నుండి నిరాడంబరుల వరకు అన్ని ఇళ్లను పూర్తిగా సున్నం వేసి అలంకరిస్తారు . కొత్తగా పండించిన బియ్యం యొక్క తెల్లటి పేస్ట్‌లో ఎర్రటి మట్టి రూపురేఖలతో నేల డిజైన్‌లు గీస్తారు. తరచుగా గుమ్మడికాయ పువ్వులు ఆవు పేడ బంతుల్లో అమర్చబడి నమూనాల మధ్య ఉంచబడతాయి. మరుసటి రోజు కోసం సన్నాహకంగా వరి, పసుపు మరియు చెరకు యొక్క తాజా పంటను పొలం నుండి తీసుకువస్తారు. పొంగల్ మొదటి రోజు వరి కోతకు ముందు ప్రత్యేక పూజలు చేస్తారు. రైతులు తమ నాగలి, కొడవళ్లకు గంధపు చెక్కలతో అభిషేకం చేసి సూర్యుడిని, భూమిని పూజిస్తారు. ఈ పవిత్రమైన పనిముట్లతోనే కొత్తగా పండించిన వరిని కోస్తారు. ఈ రోజున పాటించే మరొక ఆచారం భోగి మంటలు, పనికిరాని గృహోపకరణాలను కలప మరియు ఆవు పేడ రొట్టెలతో చేసిన అగ్నిలో విసిరివేస్తారు. అమ్మాయిలు భోగి మంటల చుట్టూ నృత్యం చేస్తారు, దేవతలను, వసంతకాలం మరియు పంటను స్తుతిస్తూ పాటలు పాడతారు. వ్యవసాయ వ్యర్థాలు మరియు కట్టెలను కాల్చే భోగి మంట యొక్క ప్రాముఖ్యత ఏమిటంటే, చలికాలం చివరి ల్యాప్‌లో వెచ్చగా ఉంచడం. ఇది ప్రధానంగా దక్షిణాది రాష్ట్రాల్లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు మరియు కర్ణాటకలలో వర్షాల దేవుడు ఇంద్రుని గౌరవార్థం జరుపుకుంటారు. రైతులు ఇంద్రుడిని పూజిస్తారు మరియు వారికి మంచి వర్షాలు, పంటలు మరియు శ్రేయస్సును తీసుకురావాలని దీవెనలు కోరుకుంటారు. భోగి పండుగ సాధారణంగా ప్రతి సంవత్సరం తమిళ నెల ముగింపు రోజుపై ఆధారపడి ఉంటుంది, అనగా. మార్గశి సూర్యుడు దక్షిణం నుండి ఉత్తర అర్ధగోళానికి వెళ్లడం ప్రారంభించినప్పుడు పొంగల్ పండుగ మొదటి రోజు భోగి. పురాణాల ప్రకారం, భోగి పండుగ వర్షం , మేఘాల దేవుడు ఇంద్రుడికి అంకితం చేయబడింది. ఈ రోజున, భూమి శ్రేయస్సు, సంపద మరియు మంచి వర్షాలు ప్రసాదించాలని రైతులు ఇంద్రుడిని పూజిస్తారు. అదనంగా, రైతులు తమ నాగలి మరియు ఇతర వ్యవసాయ పరికరాలను కూడా ఈ రోజున పూజిస్తారు. భోగి పండుగను జరుపుకోవడానికి , ప్రజలు తమ పాత వస్తువులను విస్మరించి, కొత్త శకానికి నాంది పలికారు. ఇళ్ళు శుభ్రం చేసి బంతి పువ్వుల దండలు, మామిడి ఆకులు మరియు అనేక కొత్త వస్తువులతో అలంకరిస్తారు. ప్రజలు త్వరగా స్నానం చేసి చక్కగా దుస్తులు ధరిస్తారు. ఇళ్ల ముందు రంగులు మరియు గుమ్మడి పువ్వుల సాంప్రదాయ రంగోలిని తయారు చేస్తారు. తాజా ఆవు పేడ, అంటే గొబ్బెమ్మ కూడా రంగోలిలను అలంకరించేందుకు మట్టి దీపాలతో వెలిగిస్తారు. ఇది వారి ఇళ్ల చుట్టూ ఉన్న ప్రతికూల శక్తులన్నింటినీ తీసివేసి వాతావరణాన్ని సానుకూలంగా మారుస్తుందని నమ్ముతారు. ఈ సందర్భంగా ప్రజలు కొత్తగా పండించిన బియ్యం, చెరకు, పసుపుతో ఆహారాన్ని వండుతారు, అయితే రైతులు తమ వ్యవసాయ పరికరాలను కుంకుమ చందనంతో మెచ్చుకుంటారు, అయితే సూర్య భగవానుడికి రుచికరమైన వంటకాలను అందిస్తారు. ఇక్కడ ప్రజలు తమ జీవితంలోని పాత మరియు ప్రతికూల విషయాలను వదిలించుకోవడానికి ఆవు పేడ మరియు వ్యర్థ కలపతో భోగి అగ్ని అని పిలిచే భోగి మంటలను వెలిగిస్తారు. వారు తమ పనికిరాని గృహోపకరణాలైన బట్టలు మొదలైన వాటిని అందులో వేసి కొత్త ప్రారంభంపై దృష్టి పెడతారు. కుటుంబాల్లోని స్త్రీలు కొత్త బట్టలు ధరించి అగ్ని చుట్టూ దేవుడిని స్తుతించడానికి గోబ్బి పాటలు పాడుతారు. పొంగల్ పనై ఈ రోజున చేసే మరొక ఆచారం. ప్రజలు కొత్త మట్టి కుండలను కొనుగోలు చేస్తారు, వాటిని పూలు, మామిడి ఆకులతో అలంకరిస్తారు. రైతులు తమ పశువులను గ్రామంలో అలంకరించి ప్రసాదం అందజేస్తారు. అదనంగా భోగి పల్లు అనేది పిల్లలకు పంచడానికి తేనెతో పాటుగా తాజాగా పండించిన బియ్యం, పండ్లతో మహిళలు తయారు చేస్తారు. చెరకు మరియు అనేక పచ్చని మొక్కలు ఇంటి ముందు పసుపు వేళ్ళతో కట్టబడి ఉంటాయి, ఇవి సీజన్ యొక్క మాధుర్యాన్ని, ఆనందాన్ని మరియు శుభాలను సూచిస్తాయి. భోగి పొంగల్ తమిళనాడులో పొంగల్ పండుగ ప్రారంభ రోజు. పాత వస్తువులను శుభ్రపరిచే మరియు విస్మరించే రోజు కాకుండా, ఇది సాంప్రదాయ పొంగల్ వంటకం యొక్క తయారీని సూచిస్తుంది. తాజాగా పండించిన బియ్యం, బెల్లం మరియు పాలతో కూడిన ఈ రుచికరమైన మిశ్రమం సమృద్ధి, కృతజ్ఞత మరియు పంట కాలానికి ప్రతీక. భోగి పండుగను అనేక దక్షిణ భారత రాష్ట్రాల్లో "పెద్ద పండుగ" అని పిలుస్తారు. ఈ హిందూ హార్వెస్టింగ్ పండుగ ప్రధానంగా దక్షిణాది రాష్ట్రాల్లో జరుపుకుంటారు, ఇక్కడ ప్రజలు ఒకరికొకరు సంతోషకరమైన భోగి శుభాకాంక్షలు, ఇళ్లలో చేసిన తీపి వంటకాలను పంచుకుంటారు. సంపన్నమైన వ్యవసాయ సంవత్సరం కోసం ప్రజలు ఇంద్రదేవుని పూజిస్తారు. పొంగల్ మొదటి రోజును భోగి అని, రెండవ రోజును తై పొంగల్ అని పిలుస్తారు, ఇక్కడ ఒక ప్రత్యేక ఆచారం నిర్వహిస్తారు. ఒక మట్టి కుండలో బియ్యం , పాలు కలిపి మరిగించి పసుపు మొక్కతో కట్టి సూర్య భగవానుడికి నైవేద్యంగా పెడతారు. భోగి ముగ్గులు అనేది బియ్యపు పిండి లేదా రంగు పొడులను ఉపయోగించి నేలపై క్లిష్టమైన మరియు రంగురంగుల నమూనాలను గీసే సాంప్రదాయక కళారూపం. ఈ నమూనాలు, తరచుగా రేఖాగణిత లేదా పూల, సాంస్కృతిక ప్రాముఖ్యతను కలిగి ఉంటాయి. వారు భోగి సమయంలో పండుగ వాతావరణాన్ని మెరుగు పరుస్తూ, ఇంట్లోకి శ్రేయస్సు మరియు సానుకూల శక్తిని ఈ ముగ్గుల ద్వారా స్వాగతిస్తారని నమ్ముతారు. భోగి ముగ్గులు సాంస్కృతిక ప్రాముఖ్యతను కలిగి ఉన్నాయి, ఇది సానుకూల శక్తిని ఇళ్లలోకి ఆహ్వానిస్తుందని నమ్ముతారు. సంక్లిష్టమైన నమూనాలు సౌందర్య ఆకర్షణను పెంచడమే కాకుండా కొత్త ప్రారంభాల అందం మరియు తాజా ప్రారంభంతో వచ్చే శ్రేయస్సును సూచిస్తాయి. భోగి ముగ్గులు సృష్టించడం అనేది ప్రతిష్టాత్మకమైన సంప్రదాయం, భోగిని జరుపుకునే కమ్యూనిటీల్లో ఐక్యత మరియు సాంస్కృతిక గర్వాన్ని పెంపొందించడం. పొంగల్ పండుగను భారతదేశంలోని వివిధ రాష్ట్రాలలో వివిధ పేర్లతో పిలుస్తారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, కేరళ, మహారాష్ట్ర, మణిపూర్, రాజస్థాన్‌ల్లో మకర సంక్రాంతి, తమిళనాడులో పొంగల్, ఉజావర్ తిరునాల్, గుజరాత్‌లో ఉత్తరాయణం ,హిమాచల్ ప్రదేశ్, పంజాబ్, హర్యానాలో మాఘి ,ముందు రోజుపంజాబ్‌లోని ప్రజలు లోహ్రీ పండుగను జరుపుకుంటారు. అస్సాం లో భోగాలీ బిహు, కాశ్మీర్ లో శిశుర్ సంక్రాత్ కర్ణాటక లో మకర సంక్రమణ గా పిలుచుకుంటారు. బంగ్లాదేశ్ లోషక్రైన్ లేక పౌష్ సంక్రాంతి ,థాయిలాండ్ లో సాంగ్‌క్రాన్ ,నేపాల్ లో మాఘే సంక్రాంతి ,లావోస్ లో పై మా లావో, కంబోడియా లోమోహ సంక్రాన్‌గా ఈ రోజును జరుపుకుంటారు.

## ద్విచక్రవాహనాన్ని ఢీకొన్న లారీ తల్లి కొడుకు మృతి



**బంగారుపాలెం మేజర్ న్యూస్ :** చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండలం, కె.జి.సత్రం వద్ద గల చెన్నై బెంగళూరు జాతీయ రహదారిపై శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. వివరాల్లోకి వెలితే మండలంలోని జిల్లేడుపల్లి పంచాయతీ కొత్తూరు గ్రామానికి చెందిన ఎస్.చంద్రశేఖర్ రెడ్డి భార్య చంద్రమ్మ, కుమారులు హేమంత్ సాయి, భరత్ ముగ్గురు తమ ద్విచక్రవాహనంపై పండగ సరుకులు కొనేందుకు తమ గ్రామం నుండి బంగారుపాళ్యం వెళ్లేందుకు వస్తూ కె.జి.సత్రం యూ టర్న్ వద్ద క్రాస్ చేసి వెళు తుంటే పలమనేరు నుండి చిత్తూరు వైపు వస్తున్న లారీ ఢీకొట్టడంతో తల్లి కొడుకు చంద్రమ్మ, హేమంత్ సాయిలు లారీ క్రింద పడడంతో ఇద్దరిపై లారీ వెళ్లి ఇద్దరు అక్కడికక్కడే మృతిచెందారు. పెద్ద కుమారుడు భరత్ గాయాలు కావడంతో చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ నాగరాజ రావు తెలిపారు.

## ప్రజల పక్షాన అక్షర సమరం ఎన్. డి సూర్య జాతీయ తెలుగు దినపత్రిక

**- పూతలపట్టు వై ఎస్ ఆర్ సి పి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సునీల్ కుమార్**



**ఐరాల, మేజర్ న్యూస్:** ప్రజలు పక్షాన అక్షర సమరంగా నేటి దినపత్రిక సూర్య జాతీయ తెలుగు దినపత్రిక నిలిచిందని పూతలపట్టు నియోజక వర్గం వై ఎస్ ఆర్ సి పి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ యం. సునీల్ కుమార్ అన్నారు. కాణిపాకం ఆలయ ట్రస్టుబోర్డు ఛైర్మెన్ అతిథి గృహంలో శనివారం నేటి దినపత్రిక సూర్య జాతీయ తెలుగు దినపత్రిక 2024 నూతన సంవత్సరం డైరీ,క్యాలెండర్ లను డాక్టర్ యం.సునీల్ కుమార్ ,కాణిపాకం ఆలయ ట్రస్టు బోర్డు ఛైర్మెన్ ఎ. మోహన్ రెడ్డి, వై ఎస్ ఆర్ సి పి ఐరాల మండల కన్వీనర్ పి.చంద్ర శేఖర్ రెడ్డి (బుజ్జి రెడ్డి) లు చేతులు ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సూర్య దినపత్రిక ప్రజల పక్షాన నిలిసి ప్రజలు సమస్యలు ను ఎప్పటికప్పుడు పత్రికలోవార్తలు ప్రచురించి తద్వారా సమస్యలు ను పరిష్కరించడంలో సూర్య పత్రికకు ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. అలాగే కాణిపాకం ఆలయ ట్రస్టు బోర్డు ఛైర్మెన్ ఎ. మోహన్ రెడ్డి మాట్లాడుతూ నేటి దిన పత్రిక సూర్య జాతీయ తెలుగు దినపత్రిక నిజాలు నిర్భయంగా రాసే పత్రిక సూర్య జాతీయ తెలుగు దినపత్రిక అన్నారు. అదేవిదంగా వై ఎస్ ఆర్ సి పి ఐరాల మండల కన్వీనర్ పి.చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ సూర్య తెలుగు దినపత్రిక బడుగు బలహీన వర్గాలు ప్రజలకు బ్రహ్మ అస్త్రం అన్నారు. సూర్య జాతీయ తెలుగు దినపత్రిక మరెంత అభివృద్ధి చెందుతుందన్నారు. ఈకార్యక్రమంలో. శిశు సంక్షేమ శాఖ రాయలసీమ రీజనల్ ఛైర్మెన్ శైలజా చరణ్ రెడ్డి, ఐరాల మండల అధ్యక్షులు మోహన్, కాణిపాకం గ్రామపంచాయతీ సర్పంచ్ శాంతి సాగర్ రెడ్డి, ఆలయ మాజీ ట్రస్టుబోర్డు ఛైర్మెన్ యం.జగన్నాథ రెడ్డి, రవిచంద్రా రెడ్డి, బంగారు పాళ్యం మార్కెట్ కమిటీ డైరెక్టర్ రామచంద్రా, చంద్ర శేఖర్ రెడ్టి, చిన్నారెడ్డి, సుధీర్, దొరబాబు, రాజేంద్రప్రసాద్, ఎల్ గోపీనాథన్, పూతలపట్టు నియోజక వర్గం యన్.డి సూర్య జాతీయ తెలుగు దినపత్రిక ఆర్సీ ఇన్ చార్జ్ టి.గిరి, బంగారు పాళ్యం మండలం సూర్య విలేఖరి ఇ.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# ఐ.ఆర్.ఎమ్‌లో అంబరాన్ని అంటిన సంక్రాంతి సంబరాలు





**కుప్పం, మేజర్ న్యూస్:**
కుప్పం పట్టణంలోని ఐ.ఆర్ఎం కళాశాలలో సంక్రాంతి సంబరాలు చాలా ఘనంగా నిర్వహించినట్లు కళాశాల అకాడమిక్ డైరెక్టర్ డా,, వై మధు సూదన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కళాశాలలో గోపూజ నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు ఆటపాటలను డాన్స్ మాస్టర్ సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కళాశాలలో నిర్వహించిన మినీ ఫ్యాషన్ షో నందు ఇంటర్ ద్వితీయ సంవత్సరం బైపిసి గ్రూపుకు చెందిన కుమారి కావ్య మిస్ ఐ ఆర్ ఎమ్ గా గాను, బీ.కాం తృతీయ సంవత్సరం చెందిన చిరంజీవి, విజయ్ కుమార్ లను మిస్టర్ ఐఆర్ఎంగా కళాశాల చైర్మన్ బి.ఎం దయానిధి ఎంపిక చేసి బహుమతులను అందించారు. చైర్మన్ మాట్లాడుతూ పిల్లలు భారతదేశ సాంస్కృతిక సాంప్రదాయాలను మరవకూడదని ఇలాంటి పండుగ సందర్భంగా తప్పక ఆచరించి కొనసాగించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఆర్ లక్ష్మీదేవి, అధ్యాపక బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# బైక్ దొంగను పట్టుకుంటే చోరీ ముఠా పట్టుబడింది

**తిరుపతి క్రైమ్, మేజర్‌న్యూస్:**
తీగ లాగితే డొంక కదిలింది... అన్న చందాన బైకును చోరీ చేసే వ్యక్తిని పట్టుకుంటే చోరీలకు పాల్పడుతున్న ఐదు మందితో కూడిన ముఠానే పోలీసులు అదుపులోకి తీసుకున్న సంఘటన తిరుపతిలో చోటు చేసుకుంది. తిరుపతి–రేణిగుంట రోడ్డులోని కాటన్ మిల్ సీమపంలో రోడ్డుపక్కన పార్కింగ్ చేసి ఉన్న ద్విచక్ర వాహనాన్ని చోరీ చేసేందుకు ఇద్దరు వ్యక్తులు ప్రయత్నించారు. దీన్ని పసిగట్టిన స్థానికులు వారిని పట్టుకునేందుకు వెళ్లేరు. స్థానికులు రాకను గమనించి వారు పారిపోయేందుకు ప్రయత్నిస్తే ఒక వ్యక్తిని పట్టుకోగా, మరో వ్యక్తి పారిపోయారు. స్థానికులు ఆ వ్యక్తిగా దేహశుద్ధి చేసి, అలిపిరి పోలీసులకు అప్పగించారు. పోలీసులు తమ విచారణలో పారిపోయిన వ్యక్తి గురించి వాకాబు చేశారు. ఆ వ్యక్తి ఉన్న చిరునామాను కనుగొను అదుపులోకి తీసుకునేందుకు అ ప్రాంతానికి చేరుకున్నారు. ఆ చిరునామా గదిలో అతనితో పాటు పాతనేరస్తులు మరో ముగ్గురు ఉండడాన్ని గమనించి వారిని కూడా అదుపులోకి తీసుకున్నారు. వీరు ఐదు మంది కలిసి ముఠాగా ఏర్పడి, నగర పరిసరాల్లో చోరీలకు పాల్పడే వారని తెలిసింది. ఈ మేరకు వీరిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారణ చేపడుతున్నట్లు సమాచారం.

# అక్షింతలు పంపిణీ

**- శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టు**

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీరామ జన్మభూమి తీర్ధ క్షేత్ర ట్రస్ట్ విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి పట్టణం వాస్తవ్యులుకు అయోధ్య శ్రీరాముని పూజిత పవిత్ర మైన అక్షింతలు వితరణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజురూ తారక శ్రీనివాసులు, మాజీ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ కోలా ఆనంద్. స్వర్ణ మూర్తి, కంఠ ఉదయ్ కుమార్, పసల కుమారస్వామి, గరికిపాటి రమేష్, కార్తికేయన్, అమర్నాథ్, సూర్య ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# నిత్యం ప్రజలకు అందుబాటులో ప్రజా సేవలో లయన్స్ క్లబ్

**కుప్పం, మేజర్ న్యూస్:**
కుప్పం లయన్స్ క్లబ్ వారు ప్రతి రెండవ శనివారం నాడు కుప్పం పరిసర ప్రాంతాల్లోని ప్రజలు కోసం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని స్థానిక పి.ఈ.ఎస్ అర్బన్ ఆస్పత్రి వద్ద ఏర్పాటు చేశారు. వైద్య శిబిరానికి కుప్పం చుట్టూ పక్కల గ్రామాల ప్రాంతాల్లోని వృద్ధులు, దీర్ఘకాలిక కంటి సమస్యలతో బాధ పడుతున్న వారు పాల్గొని ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నట్టు లయన్స్ క్లబ్ జోనల్ చైర్పర్సన్ డా. ఎ.మహేష్ తెలిపారు. ఈ సందర్భంగా డా. ఎ. మహేష్ మాట్లాడుతూ కళ్లు మనకు వెలుగు లాంటిదని ప్రపంచాన్ని మనకి పరిచయం చేస్తున్న కంటినీ ఎంతో జాగ్రత్తగా కాపాడుకోవాలి కానీ ఇప్పుడు ఉన్న ఆధునిక యుగంలో సెల్ ఫోన్లను ఉపయోగించడం వల్ల ఎక్కువగా టీవీలను చూడడం వలన దీర్ఘకాలిక కంటి సమస్యలతో బాధపడుతున్నం అట్టి సమస్యలు ఉన్న చికిత్స చేయించుకోవడానికి ఆర్థిక స్తోమత సరిపోక పేదవారు వారి కంటి చూపుని కోల్పోతున్న సంఘటనలను మన చుట్టూ ఎన్నో చూస్తున్నాం అలాంటి వారిని ఆదుకోవాలనే ఉద్దేశంతో కుప్పం ప్రాంతంలో లయన్స్ క్లబ్ ద్వారా ఉచితంగా కంటి వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం తమకు





ఎంతో ఆనందకరంగా ఉందన్నారు. అదేవిధంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ సత్యేంద్ర శేఖర్ మాట్లాడుతూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా లయన్స్ క్లబ్ సభ్యులు ఆలోచనతో ప్రతి నెల రెండవ శనివారం వాడు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నామని, ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన వస్తుందని, దీర్ఘకాలిక కంటి సమస్యతో బాధపడుతున్న వారు ఉచిత కంటి వైద్య శిబిరంలో పాల్గొని వైద్యం పొందుతున్నారని ఆయన అన్నారు. అదేవిధంగా ఈ కంటి వైద్య శిబిరానికి తోడ్పాటు అందిస్తున్న కుప్పం. పి.ఈ.ఎస్ ఆసుపత్రి వారికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వైద్య శిబిరంలో 56 మంది కంటి సమస్యలతో బాధపడుతున్న వారు వచ్చారని, అందులో 11 మందిని ఉచిత శస్త్ర చికిత్సకు పి.ఈ.ఎస్. ఆసుపత్రికి వైద్యులు సిఫార్సు చేసినట్లు ఆయన తెలిపారు. ముఖ్యంగా వైద్య శిబిరానికి వొచ్చిన అందరికి లయన్ చరణ్ మరియు వారి కుటుంబ సభ్యులచే భోజనాలు ఏర్పాటుచేయడం జరిగింది. అదేవిదంగా ఈ రోజు లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకుడు మెల్విన్ జోన్స్ పుట్టినరోజు సందర్భంగా కుప్పం ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు బ్రేడ్స్ భోజనాలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ డైరెక్టర్లు సోము, సెంథిల్, శివ, లెనిన్, డా.కృష్ణమూర్తి, సతీష్, గిరిధర్, పి.ఈ.ఎస్. వైద్యులు, పి ఆర్ ఓ అంజి, తదితరులు పాల్గొన్నారు.

# కాణిపాకం గణనాధుని సేవలో పూతలపట్టు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సునీల్ కుమార్

**ఐరాల, మేజర్ న్యూస్:**
కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారిని పూతల పట్టు మాజీ ఎమ్మెల్యే, పూతలపట్టు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి గా అధిష్ఠానం నియమించిన తరువాత మొదటి సారిగా డాక్టర్ సునీల్ కుమార్ శనివారం దర్శించుకున్నారు. స్వామి వారి సందర్శనార్థం విచ్చేసిన వారికి ఆలయ సంప్రదాయ ప్రకారం ఆలయ ట్రస్టుబోర్డు ఛైర్మెన్ ఎ. మోహన్ రెడ్డి, ఆలయ ఎఈఓ విద్యాసాగర్ రెడ్డి అర్చకులు, వేదపండితులు రాజగోపురం వద్ద స్వాగతం పలికారు. తరువాత వారు స్వామివారి సేవలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు,అభిషేకం నిర్వహించారు.అనంతరం వారికి ఆలయ అశ్వరచన మండపంలో వెదపండితులచే అశ్వరచన చేసిన అనంతరం వారికి ఆలయ ట్రస్టుబోర్డు ఛైర్మెన్ చేతులు మీదుగా స్వామి వారి తీర్థ ప్రసాదాలు, చిత్రపటాలు.శేషవస్త్రాలు అందజేశారు ఈ కార్యక్రమంలో చిత్తూరు ఉమ్మడి చిత్తూరు జిల్లా జిల్లా పరిషత్ వైస్ చైర్మన్. దానంజయరెడ్డి. శిశు సంక్షేమ శాఖ రీజనల్ ఛైర్మెన్ శైలజా చరణ్ రెడ్డి, పాల ఏకరి వైస్ ఛైర్మెన్ కుమార్ రాజా, ఐరాల జిల్లా పరిషత్ సభ్యులు సూచిత్ర కాణిపాకం గ్రామ పంచాతీ సర్పంచ్ శాంతి సాగర్ రెడ్డి, ఐరాల మండల వైఎస్ఆర్‌సిపి మండల కన్వీనర్ పి.చంద్ర శేఖర్ రెడ్డిలతోపాటు జగన్నాథ రెడ్డి, చిన్నారెడ్డి, రవిచంద్రా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వేడుకగా సంక్రాంతి ముగ్గులు పోటీలు

**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్**
బిటిఆర్ పురం సంక్షేమ సంఘం, వేమన విజ్ఞాన కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో శనివారం వేడుకగా సంక్రాంతి ముగ్గుల పోటీలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా ఎస్వి ఆయుర్వేదిక్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రేణు దీక్షిత్, ఆల్ ఇండియా రేడియో ఆకుల మల్లేశ్వరరావు, ఉయ్ సపోర్ట్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు తహసున్నీషా బేగం హాజరై మహిళలు వేసిన ముగ్గులను పరిశీలించి బహుమతులను అందజేశారు. మొదటి బహుమతి ఎం.నాగలత, రెండవ బహుమతి కే.లీలావతి, మూడో బహుమతి జి.కళ్యాణి అందుకున్నారు. ఈ కార్యక్రమంలో వేమన విజ్ఞాన కేంద్రం కార్యదర్శి మల్లారపు నాగార్జున, రాధాకృష్ణ, రాంబాబు, చలపతి, మునిలక్ష్మి, జయంతి, కల్పన, వెంకటేశం, గుణశేఖర్ పాల్గొన్నారు.



# కుప్పం డిగ్రీ కాలేజ్ క్యాంపస్ ఇంటర్వ్యూలలో 276 ఎంపిక



**కుప్పం, మేజర్ న్యూస్:**
కుప్పం డిగ్రీ కళాశాలలో దాదాపు 20 కి పైగా ప్రముఖ సంస్థలు శనివారం నిర్వహించిన క్యాంపస్ ఇంటర్వ్యూలో 276 మంది ఎంపికైనట్లు కళాశాల చైర్ పర్సన్ శాంతా నాగరాజు తెలిపారు. టెక్ మహేంద్ర, టాటా ఎలక్ట్రానిక్స్, అశోక్ లై లాండ్ ,యూనియన్ బ్యాంక్, టి.వీ.ఎస్, డీప్ వేర్ సొల్యూషన్స్, బాట సంస్థలలో ఎంపిక కాబడిన వారికి ఆఫర్ లెటర్స్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. కుప్పం డిగ్రీ కళాశాలలో ప్రతి విద్యార్థికి క్యాంపస్ సెలక్షన్ లోనే ఉద్యోగం పొందే విధంగా 100% ఉద్యోగాలు కల్పన మా నినాదమని సంస్థ చైర్ పర్సన్ శాంతా నాగరాజు తెలిపారు. కేవలం సిలబస్ లో ఉన్న పాఠ్యంశాలే కాకుండా అదనపు నైపుణ్యాలైన గ్రూప్ డిస్కషన్, కమ్యూనికేషన్ స్కిల్స్, నాయకత్వ లక్షణాలు, ఇంగ్లీషులో నైపుణ్యం మరియు ప్రత్యేక కంప్యూటర్ కోర్సులలో శిక్షణ ఇచ్చి ఉత్తమ ప్రతిభావంతులుగా తీర్చి దిద్దుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుప్పం డిగ్రీ కళాశాల వైస్ చైర్మన్ సాగర్ రాజ్, ప్రిన్సిపాల్ సుధారాణి, ప్లేస్మెంట్ ఇంచార్జ్ సుమయ మరియు అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# భోగిమంటల్లో జీవో నెంబర్ 2 ను కాల్చిన అంగన్వాడీలు

**చంద్రగిరి, కార్పొరేషన్ మేజర్ న్యూస్**

అంగన్వాడీలు తమ సమస్యలు పరిష్కరించాలంటే గత 33 రోజులుగా సమ్మె చేస్తున్నారు. సమ్మెను మరింత ఉధృతం చేసేందుకు అంగన్వాడీలు నడుంబిగించారు. అందులో భాగంగా శనివారం అంగన్వాడీలు చంద్రగిరిలో రోడ్డుపై నిరసన ధర్నా నిర్వహించి భోగి మంటలు ఏర్పాటు చేసి అందులో జీవో నెంబర్ 2 ప్రతులను దగ్ధం చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి.
చంద్రగిరి నియోజకవర్గ పరిధిలోని ఆరు మండలాలలోని అంగన్వాడి వర్కర్లు ఆయాలు గత 33 రోజులుగా చంద్రగిరిలో సమ్మె చేస్తూ ధర్నాలు నిర్వహిస్తున్నారు. సమ్మెలో భాగంగా రకరకాలుగా ఆందోళన చేస్తున్నారు. భిక్షాటన చేయడం, మోకాళ్లపై నిరసన, ఉరితాళ్ళు మెడలో వేసుకోవడం, వంటి రకరకాల కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా శనివారం స్థానిక బాలికల ఉన్నత పాఠశాల ముందు భాగంలో రోడ్డుపై నిలబడి ధర్నా నిర్వహించారు. భోగి మంటలు వేశారు. జీవో నెంబర్ 2 ప్రతులను తులను కాల్చారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా కార్యదర్శి ప్రియదర్శిని మీడియాతో మాట్లాడారు, అంగన్వాడీ కార్యకర్తల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం సమస్యలు పరిష్కరించే వరకు సమ్మెను విరమించేది లేదని స్పష్టం చేశారు. జీవో నెంబర్ 2 ను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేకుంటే రానున్న ఎన్నికల్లో తమ సత్తా చూపుతామని హెచ్చరించారు. తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు ఆయాలు వామపక్షాల పార్టీల నాయకులు పాల్గొన్నారు.



## ఓటు మన హక్కు నిర్లక్ష్యం వద్దు

**: నగర కమీషనర్ అరుణ**




**చిత్తూరు కార్పొరేషన్, మేజర్ న్యూస్:** నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో ఓటు హక్కుపై వినూత్న రీతిలో అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. సంక్రాంతి పురస్కరించుకొని ఓట్ ఇస్ రైట్.. ఓట్ ఫర్ ష్యూర్.. ఓటు వజ్రాయుధం అంటూ రాసిన నినాదాలతో కూడిన పతంగులను ఎగురవేస్తూ ఓటు హక్కుపై అవగాహన కల్పించారు. ఓటర్ల జాబితా సంక్షిప్త సవరణ -2024 కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్ షన్మోహన్ ఆదేశాల మేరకు నగర కమిషనర్, ఏఈఆర్వో డా. జె అరుణ మార్గనిర్దేశంలో నగర పాలక అధికారులు శనివారం చిత్తూరు మెసానికల్ మైదానంలో యువత, విద్యార్థులతో కలిసి గాలిపటాలను ఎగరవేశారు. ఓటు హక్కు విలువను తెలియజేసేలా నినాదాలను రాసిన గాలిపటాలను యువత, విద్యార్థుల చేత ఎగురవేయించారు. ఈ సందర్భంగా సహాయ కమిషనర్ గోవర్ధన్ మాట్లాడుతూ సాధారణ ఎన్నికలకు సంబంధించి స్వీప్ కార్యక్రమాల్లో భాగంగా ఓటు హక్కు ఆవశ్యకతపై విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్లు చిన్నయ్య, లోకనాథం, నరసింహం, వార్డు పారిశుద్ధ్య పర్యావరణ కార్యదర్శులు, మేస్త్రీలు పాల్గొన్నారు.

## శ్రీసిటీలో సంక్రాంతి సంబరాలు

**- అలరించిన ముగ్గుల పోటీలు, కోలాటం**



**శ్రీసిటీ, మేజర్ న్యూస్:** శ్రీసిటీలో సంక్రాంతి సంబరాలు వేడుకగా జరిగాయి.శ్రీసిటీ ఆధ్యాత్మిక సాహిత్య వేదిక శ్రీవాణి ఆధ్వర్యంలో స్థానిక శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయం వద్ద శనివారం ముగ్గుల పోటీలు,కోలాటం తదితర కార్యక్రమాలు నిర్వహించారు.ముగ్గుల పోటీల్లో పాల్గొనేందుకు శ్రీసిటీలోని వివిధ విభాగాలకు చెందిన మహిళా ఉద్యోగులు,పరిసర గ్రామాల మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.మరోవైపు ఆరూరు గ్రామస్థుల కోలాట నృత్యాలతో అందరినీ ఎంతగానో అలరించారు.ఈ సందర్భంగా భక్తులు స్వామి దర్శనం చేసుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ రవీంద్ర సన్నారెడ్డి,శ్రీసిటీ డైరెక్టర్ సుధాకర్ రెడ్డి,ముఖ్య అతిధులుగా విచ్చేసిన అడిషనల్ డీజీపీ అతుల్ సింగ్,ఆయన భార్య ప్రియా సింగ్ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.తెలుగు ప్రజలు ఎంతో ఇష్టంగా జరుపుకునే పెద్ద పండుగను పురస్కరించుకొని శ్రీసిటీ లో ఏటా ఈ ముగ్గుల పోటీలు నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందంటూ శ్రీసిటీ ఎండీ రవీంద్ర సన్నారెడ్డి ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు.తమ సిబ్బంది, శ్రీసిటీ పరిశ్రమల ఉద్యోగులు,కార్మికులు మరియు ఈ ప్రాంత ప్రజలందరికీ ఆయన సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.ముగ్గుల పోటీలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ విజేతలుగా నిలిచిన కీర్తన, నిషా, పూర్ణిమ ముఖ్య అతిథి ప్రియా సింగ్ నుంచి నగదు బహుమతులు అందుకున్నారు.

# విద్యార్థులకు సంప్రదాయాల పై అవగాహన అవసరం

**- సీతమ్స్ పూర్వ విద్యార్థి యూట్యూబ్ స్టార్ చిత్తూరు కుర్రాడు తేజ**





**చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్:** విద్యార్థులకు విద్యతో పాటు తమ సంప్రదాయాలు, పండగలు గూర్చి అవగాహన అవసరం అని సీతమ్స్ పూర్వ విద్యార్థి యూ ట్యూబ్ స్టార్ చిత్తూరు కుర్రాడు తేజ తెలిపారు. శనివారం నగరం లోని స్థానిక శ్రీనివాస ఇన్ స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్ మెంట్ నందు ప్రిన్సిపాల్ వెంకటాచలపతి ఆధ్వర్యంలో ముందస్తు సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీతమ్స్ పూర్వ విద్యార్థి యూట్యూబ్ స్టార్ చిత్తూరు కుర్రాడు తేజ విచ్చేశారు. ఈ సందర్భంగా తేజ మాట్లాడుతూ ప్రతి పౌరుడు విద్యతో పాటు వారి ప్రాంతీయ సంప్రదాయాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ముఖ్యంగా మన తెలుగు పండుగలలో అత్యంత ముఖ్యమైన సంక్రాంతి పండుగ ప్రతి విద్యార్థి తెలుసుకోవాలని తెలిపారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ వెంకటాచలపతి మాట్లాడుతూ సూర్యుడు మకర రాశిలో ప్రవేశించే అరుణాన్ని మకర సంక్రాంతి అని పిలుస్తారని, సంక్రాంతి పండుగ పెద్ద పండుగగా అభివృద్ధిస్తారని, మూడు రోజులు జరుపుకునే ఈ పండగలో ప్రథమంగా తొలి రోజు భోగి మంటలు వేసి చలికాచుకోవడం, రెండవ రోజు సంక్రాంతి రోజున పెద్దలకు పూజలు పూజలు చేసి వారికి నూతన వస్త్రాలను పెట్టడం, మూడవ రజు కనుమ పండుగ సందర్భంగా పశువుల పండుగగా అభివర్ణిస్తూ వాటి కొమ్ములకు నూతన రంగులను అద్ది, ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని తెలిపారు. అనంతరం పండుగను పురస్కరించుకుని సీతమ్స్ కలశాల యందు విద్యార్థులు సంక్రాంతి సంబరాను సాంప్రదాయ దుస్తుల ధరించి పొంగల్ తయారీ రంగోలి పోటీ వంటి వివిధ ఈవెంట్లలో పాల్గొన్నారు. తదనంతరం అనంతరం చిత్తూరు కుర్రాడు తేజ విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సాధికారత సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ హెచ్ ఉమామహేశ్వరి, అకడమిక్ డీన్ డాక్టర్, ఎం. శరవణన్, ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ యోగప్రసాద్, అధ్యాపకులు, ఇంజనీరింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమాన్ని అద్భుతంగా నిర్వహించినందుకు చైర్మన్ రంగనాదం, మేనేజింగ్ ట్రస్టీ డి ఎ. కల్పజ, సెక్రటరీ డి కె బద్రి నారాయణ అభినందించారన్నారు.

## శ్రీకాళహస్తీశ్వర స్వామి దర్శనానికి విచ్చేసిన పలువురు ప్రముఖులకు ఘన స్వాగతం



**ఆనంద్ శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** శ్రీ జ్ఞాన ప్రసూనాంబ దేవి సమేత శ్రీకాళహస్తీశ్వర వాయిలింగేశ్వర స్వామి దర్శనానికి విచ్చేసిన భారతీయ జనతా పార్టీపార్లమెంటు సభ్యులు ధర్మపురి అరవింద్ కి, భారతీయ జనతా పార్టీ తమిళనాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మురుగ నందన్ కి ప్రముఖ సినీ నటులు మంచి విష్ణుకి పార్టీ కార్యకర్తలతో కలిసి ఘన స్వాగతం పలికి దర్శనం ఏర్పాట్లు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గరికపాటి రమేష్ బాబు, జిల్లా ఉపాధ్యక్షులు కొండేటి గోపాల్, పట్టణ ప్రధాన కార్యదర్శిలు కోనేటి అయ్యప్ప, మద్దు వాసు యాదవ్, పుణ్యం ఢిల్లీ కుమార్, సుబ్రహ్మణ్యం, కన్నా వెంకటేశ్వర్లు, తానికొండ్ల భరత్ కుమార్, సజ్జ హరీష్, మోహన్ రాజు, మధు, గిరిధర్ సాయి, నాని, పవన్ తదితరులు పాల్గొన్నారు, ఫోటో రైట్ అప్ ప్రముఖులకు కోలా ఆనంద స్వాగతం

## కోడిపందేలాడితే కఠిన చర్యలు

**అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు: జిల్లా ఎస్పీ**

**తిరుపతి క్రైమ్ మేజర్ న్యూస్ :** తెలుగువారి సంస్కృతి, సాంప్రదాయాలతో కూడిన పండుగలలో ఒకటి సంక్రాంతి అని, ఈ పండుగల నిర్వహణ సమయంలో సాంప్రదాయాలను మీరి ప్రవర్తిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ పరమేశ్వర రెడ్డి హెచ్చరించారు. సాధారణంగా సంక్రాంతి పండుగ చేసుకునేందుకు నగర పరిధిలోని కుటుంబాలు వారి స్వస్థలాలకు వెళ్లే క్రమంలో వారి ఇంటిలోని వస్తువుల భద్రత కోసం ఎల్ హెచ్ ఎం ఎస్ యాప్ సేవలను ఉపయోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. సాంప్రదాయాలకు నిబంధనలు లేవు కానీ జల్లి కట్టు, కోళ్ల పందాలు ఆనవాయితీల పేరుతో మూగజీవులను హింసించడం నేరం, గ్రామాలలో జల్లి కట్టు నిర్వహించడానికి ఎలాంటి అనుమతి లేదు. అనుకోని సంఘటనలు ఏదైనా జరిగితే జల్లికట్టు నిర్వాహకులే పూర్తి బాధ్యత వహించాలన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై ప్రజలకు తెలిస్తే వెంటనే డయల్-100 లేదా పోలీస్ వాట్సాప్ నెంబర్ 80999 99977 కు సమాచారం ఇవ్వాలన్నారు.

## నేడు నారావారి పల్లి కి రానున్న చంద్రబాబు

**చంద్రగిరి మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు కుటుంబంతోపాటు, నందమూరి కుటుంబ సభ్యులు కూడా సంక్రాంతి పండగ సందర్భంగా నారావారి పలికి రావడం ఆనవాయితీ. అందులో భాగంగా చంద్రబాబు నాయుడు కుటుంబం ముమ్మరంగా ఏర్పాటు చేశారు. నారావారిపల్లి పసుపు మయం అయ్యింది. నారావారిపల్లెలో తెలుగుదేశం పార్టీ నాయకులు వివిధ రకాల ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు.

**నారావారి పల్లికి చేరుకున్న భువనేశ్వరి :** తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు కుటుంబ సభ్యులతో కలిసి సంక్రాంతి సంబరాలకు నారావారిపల్లికి రావడం ఆనవాయితీ. అందులో భాగంగా ముందస్తుగా నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి ఇప్పటికే నారావారిపలికి చేరుకున్నారు. రెండు రోజులు ముందుగానే నారావారిపల్లెకి నారా భువనేశ్వరి చేరుకున్నారు.

**కులదేవతలకు పూజలు చేయనున్న నారా కుటుంబ సభ్యులు :** తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు కుటుంబ సభ్యులు నాలుగు రోజులు పాటు నారావారిపల్లి లో ఉంటారు. అందులో భాగంగా నారావారిపల్లెలో నారా వారి కుల దేవత అయిన నాగాలమ్మకు ప్రత్యేకంగా పూజలు జరుపుతారు. అనంతరం సంక్రాంతి రోజున నారా చంద్రబాబు తల్లిదండ్రులైన నారా ఖర్జూర నాయుడు అమ్మణమ్మలకు పూజలు పూజలు నిర్వహిస్తారు. అనంతరం నారావారి దేవత అయిన దొడ్డి గంగమ్మకు పూజలు చేస్తారు.

**నేడు నారావారిపల్లికి రానున్న చంద్రబాబు :** సంక్రాంతి సంబరాలు పాల్గొనేందుకు తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఆదివారం నారావారిపల్లి కి రానున్నారు. భోగి సంక్రాంతి పశువుల పండుగతో పాటు మూడు రోజులు నారావారిపల్లిలో కుటుంబ సభ్యులతో కలిసి ఉంటారు. అనంతరం తిరుగు ప్రయాణం అవుతారు. చంద్రబాబు నాయుడుతో పాటు నారా లోకేష్ నారా బ్రాహ్మణి, మనవడు దేవాన్ష్ లతో పాటు నందమూరి బాలకృష్ణ కుటుంబం కూడా నారావాలిపల్లికి రానున్నారు. వీరంతా ఆదివారం నారావారిపల్లెలో సందడి చేయనున్నారు.

## పురోహితులకు జి జే యం సంక్రాంతి కానుకలు



**చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్:** నగరం లోని పురోహితులకు బ్రాహ్మణులకు జిజేఎం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గురజాల జగన్ మోహన్ సంక్రాంతి కానుకలను అందించారు. శనివారం నగరం లోని స్థానిక టిటిడి కళ్యాణ మండపం నందు జి జే యం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గురజాల జగన్ మోహన్ నగరం లోని పు రోహితులకు, బ్రాహ్మణులకు సంక్రాంతి పండుగ, జన్మదినం సందర్భంగా నూతన వస్త్రాలతో పాటు నిత్యవసర సరుకులను అందజేశారు. ఈ సందర్భంగా జిజేఎం మాట్లాడుతూ అనేక మంది బ్రాహ్మణులు పురోహితులు అగ్రవర్ణాలకు చెందిన వారైనప్పటికీ పేదరికాన్ని అనుభవిస్తున్నారు. కావున వారి కుటుంబంలో సంక్రాంతి వేడుకలు సంతోషంగా జరుపుకునే అవకాశాన్ని కల్పించడంలో తన వంతు సాయంగా ఈ చిరు కానుకలను ఇవ్వడం ఆనందంగా ఉందన్నారు.

## విద్యార్థులకు ట్యాబ్ ల పంపిణీ



**బుచ్చి నాయుడు కండ్రిగ మేజర్ న్యూస్ :** మండలం లోని కాటూరు ప్రాథమికోన్నత పాఠశాలలో చదువుతున్న 8వ తరగతి విద్యార్థులకు ప్రభుత్వం అందించిన యాసర్ కంపెనీ ట్యాబ్ లను పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట కృష్ణయ్య మరియు సీనియర్ ఉపాధ్యాయులు చెంగల్ రాయన్ చేతుల మీదుగా విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులకు అందించడం జరిగింది. సీనియర్ ఉపాధ్యాయులు చెంగల్ రాయన్ మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానం ఎంతో అభివృద్ధి చెందిన ఈ తరుణంలో పాఠ్యపుస్తకానికి అనుగుణంగా బైజూస్ కంటెంట్ ను ప్రభుత్వం వేల రూపాయలు వెచ్చించి విద్యార్థులకు అందించడం జరిగింది. కావున విద్యార్థులు ఈ సాంకేతిక పరిజ్ఞానాన్ని బోధనకు అనుసంధానం చేసుకుని జాగ్రత్తగా ఉపయోగించుకోవాలని, ఈ ట్యాబ్ లలో ఇతరత్రా ఏ యాప్లు కూడా వాడకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో 8వ తరగతి విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది.

## అంగన్వాడి సమస్యలు పరిష్కరించాలని కోటి సంతకాల సేకరణ



**కార్వేటినగరం, మేజర్ న్యూస్:**
కార్వేటినగరం మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం ఆవరణలో 33 వ రోజు అంగనవాడీల నిరవధిక సమ్మెలో కోటి సంతకాల సేకరణతో జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి గంగరాజు మాట్లాడుతూ ప్రభుత్వం చర్చలకు పిలిపించి సంబంధిత మంత్రులు మాట్లాడకుండా మా డిమాండ్లను గుర్తించని వారితో డబ్బు ఉన్నా జీతాలు పెంచలేమని చెప్పడం దారుణమని, అందుకే జగనన్నకు చెబుదాం కోటి సంతకాల సేకరణతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి తెలియజేయాలని అంగన్వాడి ఉద్యోగుల న్యాయమైన కోరికలతో కొనసాగిస్తున్న సమ్మె గా భావించిన వారు అంగన్వాడీలకు మద్దతుగా సంతకాలు చేయవచ్చునని తెలిపి సంతకాలు సేకరించారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మమత, రాణి, మంజుల, భాను, వల్లి, ఉమా, లక్ష్మీనరసమ్మ మరియు అంగన్వాడి ఉద్యోగులు పాల్గొన్నారు.

## వేణుగోపాల స్వామి ఆలయంలో అన్నదానం



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:**
కార్వేటి నగరంలో వెలిసిన శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో కార్వేటినగరం ఎంపీపీ లతా బాలాజీ, వైఎస్ఆర్సిపి నాయకులు వారి కుటుంబ సభ్యులు ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆలయ అధికారి సురేష్ బాబు మాట్లాడుతూ భక్తులు ప్రజలు వారింట్లో జరిగే శుభకార్యాలు పుట్టినరోజు, పెళ్లిరోజు ఇలాంటి కార్యక్రమాలకు ప్రతి శనివారం ఆలయం ఆవరణలో అన్నదాన కార్యక్రమాన్ని భక్తులకు ఏర్పాటు చేసే అవకాశాన్ని ఉపయోగించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రసవత్తరంగా కొనసాగుతున్న క్షత్రియ ప్రీమియర్ లీగ్

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** చౌడేపల్లి మండలం రాజులూరు వద్ద నారాయణ రాజు మెమోరియల్ మైదానం నందు జరుగుతున్న క్షత్రియ ప్రీమియర్ లీగ్ (కేపీఎల్ ) క్రికెట్ టోర్నమెంట్ శనివారం రెండవ రోజుకు చేరుకుంది ఇందులో 11 టీములు తమ అదృష్టాన్ని పరీక్షించుకోగా నాలుగు టీములు సెమీఫైనల్‌కి చేరుకున్నాయికొత్త వీరప్పల్లి పాపిశెట్టిపల్లి లతో పాటు పందిళ్ళపల్లి రాజులూరు టీమ్స్ మధ్య ఈనెల 14న నిర్వాహకులు సెమీఫైనల్స్ నిర్వహిస్తామని తెలియజేశారు ఈ టోర్నమెంట్ లో గెలిచిన వారికి ఆసక్తికరమైన విలువైన బహుమతులను అందజేయడం జరుగుతుందని నిర్వాహకులు పురుషోత్తం రాజు నవీన్ రాజు సుకుమార్ రాజు గిరిరాజు రాకేష్ రాజు పలువురు క్షత్రియ ప్రముఖులు తెలిపారు.



# జగనన్నతో జనం భరత్ అన్నతో మనం





**శాంతిపురం, మేజర్‌న్యూస్:** శాంతిపురం మండలం తుంసి గ్రామ పంచాయతీ దంకుమానిపల్లిలో నడింపల్లి గ్రామ పంచాయతీ భరత్ అన్న తో మనం తులసినాయనపల్లి గ్రామపంచాయతీ గ్రామాలలో జగనన్నతో జనం భరత్ అన్నతో మనం కార్యక్రమంలో భాగంగా ఆ గ్రామ సర్పంచ్ ఎంపీటీసీ ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి పోయి అక్క చెల్లెమ్మలకు,అవ్వలకు పసుపు కుంకుమతో పాటు చీరల పంపిణీ కార్యక్రమం భరత్ సతీమణి దుర్గా చేపట్టారు. ప్రతి ఇంటికి పోయే రాబోయే ఎన్నికల్లో మా భర్త అయినా శ్రీ భరత్ గారిని ఆశీర్వదించాలని కోరారు. అందరితో మమేకంగా చిరునవ్వుతో పలకరించారు, మా మామగారైన కీర్తిశేషులు రిటైర్డ్ ఐఏఎస్ చంద్రమౌళి మన నియోజకవర్గంలో రెండుసార్లు పోటీ చేసి ఒక్కసారి గెలుపు అంచుల దాకా వచ్చి ఓడిపోవడం జరిగింది మన నియోజకవర్గ కోసం అహిర్నిశలు కష్టపడిన వ్యక్తి ఈరోజు మన మధ్యలో లేకపోవడం చాలా బాధాకరం.. అతడి స్థానంలో తనయుడు భరత్ మన కుప్పం ప్రజలకు ఎనలేని సేవలు చేస్తూ తన కుటుంబంలో ఒక సభ్యుడుగా మీకందరికీ అందుబాటులో ఉంటున్నాడు ఒకే ఒక్కసారి చంద్రమౌళి కుటుంబానికి మీరందరూ అండగా ఉంటారని భావిస్తున్నానని తెలియజేశారు దుర్గా, రాబోయే ఎన్నికల్లో మీరందరూ మీ బిడ్డను మీ ఇంట్లో ఒక్కడిగా గుర్తించి ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యేగా భరత్ చిత్తూరు జిల్లా ఎంపీగా రెడ్డెప్పని గెలిపించాలని కోరారు, కార్యక్రమంలో స్థానిక సర్పంచులు, ఎంపీటీసీ, వార్డు మెంబర్లు సచివాలయ కన్వీనర్లు, బూత్ మేనేజర్లు, బూత్‌ఏజెంట్లు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

## విజయానంద రెడ్డిని కలిసిన గుణశేఖర్ నాయుడు

**ఎస్ఆర్ పురం, మేజర్ న్యూస్:**



ఎస్ఆర్ పురం మండలం పిల్లి గుండ్లపల్లె గ్రామానికి చెందిన మాజీ వాటర్ షెడ్ చైర్మన్ గుణశేఖర్ నాయుడు అనుచరులతో ఏపీ ఆర్టీసీ వైస్ చైర్మన్ విజయానంద రెడ్డిని కలిశారు..శనివారం చిత్తూరులో ఆయన నివాసంలో ఆయనను కలిసి ముందస్తుగా సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.. చిత్తూరు వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా ఆయవ పేరును అధిష్టానం ప్రకటించిన విషయం అందరికీ తెలిసిందే. ఆయన భారీ మెజారిటీతో గెలవాలని ఆకాంక్షించారు. ఎన్నికలలో విజయానంద రెడ్డి విజయానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మిట్టపల్లి సుబ్రహ్మణ్యం రెడ్డి, హరిబాబు తదితరులు ఉన్నారు.

## పెనుమూరులో సూర్య దినపత్రికల క్యాలెండర్ ఆవిష్కరణ

**పెనుమూరు, మేజర్ న్యూస్:**



జాతీయ తెలుగు దినపత్రిక నేటి సూర్యా దినపత్రిక నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని, పెనుమూరు లోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన కార్యాలయంలో శనివారం మండల వైఎస్ఆర్సిపి నాయకులు మండల కన్వీనర్ విజయ్ కుమార్ రెడ్డి, మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ కమలాకర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యుడు దూది మోహన్, మండల వైకాపా యువత అధ్యక్షుడు నవీన్ కుమార్ రెడ్డి, చేతుల మీదగా సూర్య దినపత్రిక కేలండర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా చేపట్టారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు స్టేట్ వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ మనోహర్, యత్తేశ్వర్ నాయుడు , మునేంద్ర, మండల ఎస్సీ సెల్ లీడర్ దాము, బీసీ సెల్ నాయకుడు పండరీనాథ్, బీసీ సెల్ వైస్ ప్రెసిడెంట్ మహేష్, హరికృష్ణ, రామకృష్ణ, రవి ,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలియజేసిన

### వైఎస్ఆర్సీపీ చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

**తిరుపతి రూరల్ మేజర్ న్యూస్**



సంప్రదాయాలకు ప్రతీకలైన పండుగలు.. భోగ భాగ్యాలనిచ్చే భోగి, సరదానిచ్చే సంక్రాంతి, కమ్మని కనుమ కొత్త ఏడాదిలో మన జీవితాల్లో సరికొత్త వెలుగులను నింపాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ.. నా కుటుంబ సభ్యులైన.. నా చంద్రగిరి నియోజకవర్గ ప్రజలకు భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు.. అంటూ వైఎస్ఆర్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి, తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సీఎం జగనన్న 2024 సార్వత్రిక ఎన్నికల్లో తిరిగి ఘన విజయం సాధించి ప్రభుత్వ ఏర్పాటు చేస్తారన్నారు. ప్రజలకు సంక్షేమ పాలన, అభివృద్ధిని కొనసాగిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఇంటి ముంగిట కళకళలాడే రంగవల్లులు, అందులో గొబ్బిల్లు, బస వన్నల ఆటపాటలు, ఘుమఘుమలాడే పిండి వంటలు, హరిదాసుల సంకీర్తనలు, కొత్త బియ్యపు పొంగళ్లతో అందరి మది ఆనందంతో పరవళ్లు తొక్కాలని అభిలషించారు. పాడిపంటలు సమృద్ధిగా పండాలని కోరారు. ప్రజలందరూ ఈ సంక్రాంతి పండుగను గొప్పగా జరుపుకోవాలని తెలియజేశారు.

## జనసేన అధినేతని కలిసిన పీలేరు నియోజకవర్గానికి చెందిన కామిశెట్టి సుధాకర్



**కల్లూరు మేజర్ న్యూస్**
పీలేరు నియోజకవర్గ చెందిన కామిశెట్టిసుధాకర్ ఈటీవల జనసేన పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఆధ్వర్యంలో జనసేన పార్టీ కార్యక్రమాలు చురుగ్గా పాల్గొంటున్న నేపథ్యంలో ఈరోజు జనసేన పార్టీ కేంద్ర కార్యాలయమైన మంగళగిరి పార్టీ కార్యాలయంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ గారితో మర్యాదపూర్వక భేటీ జరిగింది ఈ సందర్భంగా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కామిశెట్టి సుధాకర్ కి పార్టీ అభివృద్ధి కోసం ఇంటింటికి జనసేన పార్టీ టిడిపి మేనిఫెస్టో ప్రజలకు తీసుకెళ్తూ ఉమ్మడి అభ్యర్థిని గెలిపించేందుకు తమ వంతు కృషి చేయాలని సూచించారు అందరితో కలిసి జనసేన పార్టీని బలోపేతం చేసి టిడిపి జనసేన ఉమ్మడి అభ్యర్థిని గెలుపుకి కృషిచేల్సిందిగా పవన్ కళ్యాణ్ గారు సూచించారు .ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మైఫోర్స్ మహేష్ జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి కలప రవి మండల అధ్యక్షులు మోహన్, హరీష్ తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా కామిశెట్టి సుధాకర్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో జనసేన పార్టీ బలోపేతం చేస్తూ జనసేన కార్యక్రమలని ప్రజలకు తీసుకెళ్తూ వచ్చే ఎన్నికల్లో టిడిపి జనసేన ఉమ్మడి అభ్యర్థి గెలుపు కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలియజేశారు ఈ సందర్భంగా మైఫోర్స్ మహేష్ మాట్లాడుతూ కామిశెట్టి సుధాకర్ జనసేన పార్టీ అభివృద్ధికి కృషి చేస్తారని రానున్న రోజుల్లో తమ వంతు సహకారం అందించి పీలేరు నియోజకవర్గంలో జనసేన పార్టీని ఇంటింటికి తీసుకెళ్లే విధంగా కార్యక్రమాలు చేపడతామని జనసేన పార్టీలో పనిచేస్తున్నటువంటి కామిశెట్టి సుధాకర్ ఆయన అభినందించారు.

## అంగన్వాడి వర్కర్ల సమ్మెకు అమర్నాథరెడ్డి మద్దతు



**పలమనేరు, మేజర్ న్యూస్:**
పలమనేరులోని అంగన్వాడీ వర్కర్ల సమ్మెలో మాజీ మంత్రి అమరనాథ రెడ్డి శనివారం పాల్గొని మద్దతు పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....అంగన్వాడి ఉద్యోగుల నిరసనలో న్యాయం ఉందని పనికి తగ్గ వేతనం అడిగి తీసుకోవడం వారి హక్కు ఉందన్నారు. పెరిగిన పని భారం పెరగని జీతాలతో సతమతమవుతున్న అంగన్వాడీ తల్లులు చాలా ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. ఆంధ్ర రాష్ట్రంలో అన్ని శాఖల ఉద్యోగులు సమస్యలతో సతమతమవుతుని రోడ్డెక్కి సమస్యల పరిష్కారానికి ప్రయత్నం చేసే పరిస్థితి కూడా ఈ రాష్ట్రంలో లేదని అన్నారు. చంద్రబాబు ప్రభుత్వ హయంలో అధికారులు సమస్యలతో రోడ్డెక్కితే మా నాయకుడు భయపడేవాడు అని జగన్ ప్రభుత్వంలో రోడ్డు ఎక్కడానికి అధికారులు భయపడే భయంకర స్థితి ఏర్పడిందన్నారు. మహిళలైనా మీరు పనికి తగ్గ వేతనానికై జగన్ పాలనపై పోరాటం చేయడం మీ ధైర్యానికి నిదర్శనం అన్నారు. మీ ధైర్యం ముందు ఎస్మాలు తుస్సుమనల్సిందే. మీ సమస్య పరిష్కారానికై టిడిపి మేనిఫెస్టోలో హామీ లభించేలా నా వంతు కృషి చేస్తాన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ఎఐటియుసి, ఐఎఫ్టియు, సమరసిల అంగన్వాడి కార్యకర్తలతో పాటు జనసేన పార్టీ నాయకులు, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి చే సూర్య దినపత్రిక 2024క్యాలెండరు ఆవిష్కరణ



**పలమనేరు, మేజర్న్యూస్:**
అంగన్వాడీ వర్కర్లు గత 34 రోజులుగా చేస్తున్న సమ్మె కు మద్దతు పలికిన మాజీ మంత్రి అమరనాథ్ రెడ్డి చేతుల మీదుగా సూర్య నేటి దిన పత్రిక2024క్యాలెండరును శనివారం ఘనంగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వంకు,ప్రజలకు వారధిగా ఉంటూ,రాజకీయాలకు అతీతంగా,నిత్యం,జనం కోసమే పాటు పడే పత్రిక"సూర్య దిన పత్రిక"అని అభివర్ణించారు.ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ కార్యదర్శి గిరిబాబు బైరెడ్డి పల్లి మండల అధ్యక్షులు కిషోర్ గౌడు, గంగవరం మండల అధ్యక్షులు సోమశేఖర్ గౌడ్, జనసేనా నియోజక వర్గ కార్యదర్శి పసుపులేటి దిలీప్, టి ఎన్ ఎస్ ఎఫ్ నాయకులు మురళి, సూర్య పలమనేరు మండల విలేకరి సుబ్రమణ్యం, గంగవరం మండల విలేకరి భాస్కర్లు పాల్గొన్నారు.

## చంద్రబాబు తోనే రాష్ట్ర భవిష్యత్తు

**కార్వేటినగరం (మేజర్ న్యూస్):**
చంద్రబాబుతోనే రాష్ట్ర భవిష్యత్తు ఉంటుందని గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ థామస్ అన్నారు, కార్వేటి నగర%శ్% మండలం కత్తిర పల్లి గ్రామంలో మీ ఇంటికి మీ థామస్ కార్యక్రమాన్ని స్థానిక నాయకులతో కలిసి డాక్టర్ థామస్ పాల్గొన్నారు... ఈ సందర్భంగా స్థానిక నాయకులు టపాకాయలు పేలుస్తూ గజమాలతో ఘన స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు పాల్గొన్నారు.




# అవనిపై అందమైన రంగవల్లులు

- చుక్కల తోటలా... చక్కని ముగ్గులులి
- సంక్రాంతి సందడి తెచ్చిన అతివల ముగ్గుల పోటీలు
- విజేతలకు విప్రో బహుమతులు అందజేసిన చెవిరెడ్డి లక్ష్మీ హర్షిత్ రెడ్డి

**చంద్రగిరి , మేజర్ న్యూస్:**
తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంట శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద ప్రభుత్వ విప్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, తుడా ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి సంయుక్త ఆధ్వర్యంలో శనివారం చేపట్టిన ముగ్గుల పోటీలకు మహిళల నుంచి విశేష స్పందన లభించింది. ఏటా సంక్రాంతి సందర్భంగా ముగ్గుల పోటీ నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ముగ్గుల పోటీలో మహిళలు పోటాపోటీగా రంగవల్లులు తీర్చిదిద్ది కనువిందు చేశారు. పదుల సంఖ్యలో మహిళలు, విద్యార్థినులు పాల్గొన్నారు. ముగ్గులతో నేలపై హరివిల్లు విరిసింది. మహిళలు వేసిన ముగ్గులు అతిథులను, ఆహూతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. తెలుగు సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కుటుంబం చేస్తున్న



కృషిని ప్రతి ఒక్కరూ అభినందించారు. అందంగా రంగవల్లులు తీర్చిదిద్దిన అతివలకు శనివారం ఎమ్మెల్యే సతీమణి చెవిరెడ్డి లక్ష్మీ, జిల్లా క్రికెట్ అసోసియేషన్ కారదర్శి చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి, విప్రో ఏరియా మేనేజర్ అక్బర్ బాషా చేతుల మీదుగా విప్రో సంస్థ బహుమతులు అందజేశారు. మహిళలు తమ ప్రతిభను అరచేతితో అందంగా ఆవిష్కరించిన తరుణంలో ముచ్చటైన ముగ్గులు వెల్లివిరిసాయని లక్ష్మీ అన్నారు. మధ్యాహ్నం 2గంటలకు ప్రారంభమైన ముగ్గుల పోటీ సాయంత్రం 6 గంటలకు ముగిసింది. న్యాయ నిర్ణేతలు ప్రథమ, ద్వితీయ, తృతీయ



ముగ్గులను ఎంపిక చేశారు. మహిళలు వేసిన ముగ్గులను గంట పాటు నిశితంగా పరిశీలించి ఉత్తమ ప్రతిభ కనబరచిన మూడు ముగ్గులను ఎంపిక చేశారు. ప్రథమ బహుమతి కుమారికి వీఐపీ ట్రాలీ బ్యాగ్, రెండవ బహుమతి లక్ష్మీకి కుక్కర్, మూడవ బహుమతి లతకి కిచెన్ సెట్, నాలుగవ బహుమతి స్వర్ణ కి క్యారియర్, ఈ పోటీల్లో పాల్గొన్న మహిళలకు ప్రోత్సాహక బహుమతులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విప్రో లైన్ వన్ మేనేజర్ రామ్మూర్తి , లైన్ టు మేనేజర్ లక్ష్మీ నరసయ్య , ఎఫ్ఎంఈ కార్తీక్, జేఎస్ఓ రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

### నా కుటుంబ సభ్యులైన చంద్రగిరి ప్రజలకు
## భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు
- వైఎస్ఆర్సీపీ చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

**తుమ్మలగుంట, కార్పొరేషన్ మేజర్ న్యూస్**
సంప్రదాయాలకు ప్రతీకలైన పండుగలు.. భోగ భాగ్యాలనిచ్చే భోగి, సరదానిచ్చే సంక్రాంతి, కమ్మని కనుమ కొత్త ఏడాదిలో మన జీవితాల్లో సరికొత్త వెలుగులను నింపాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ.. నా కుటుంబ సభ్యులైన.. నా చంద్రగిరి నియోజకవర్గ ప్రజలకు భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు.. అంటూ వైఎస్ఆర్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి, తుడా ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సీఎం జగనన్న 2024 సార్వత్రిక ఎన్నికల్లో తిరిగి ఘన విజయం సాధించి ప్రభుత్వ ఏర్పాటు చేస్తారన్నారు. ప్రజలకు సంక్షేమ పాలన, అభివృద్ధిని కొనసాగిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఇంటి ముంగిట కళకళలాడే రంగవల్లులు, అందులో గొబ్బిల్లు, బస వన్నల ఆటపాటలు, ఘుమఘుమలాడే పిండి వంటలు, హరిదాసుల సంకీర్తనలు, కొత్త బియ్యపు పొంగళ్లతో అందరి మది ఆనందంతో పరవళ్ల తొక్కాలని అభిలషించారు. పాడిపంటలు సమృద్ధిగా పండాలని కోరారు. ప్రజలందరూ ఈ సంక్రాంతి పండుగను గొప్పగా జరుపుకోవాలని తెలియజేశారు.

## ఘనంగా సంక్రాంతి సంబరాలు



**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్**
సంక్రాంతి పండుగను పురస్కరించుకుని తిరుపతి వినాయక మహోత్సవ కమిటీ ఆధ్వర్యంలో నెహ్రూ మున్సిపల్ హై స్కూల్ గ్రౌండ్స్ లో శనివారం సంక్రాంతి సంబరాలు, గాలిపటాల వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంక్రాంతి ఉట్టిపడేలా కోడిపందాలు, ముగ్గులు, పొట్టేలు పందాలు, గంగిరెద్దులు, హరిదాసు, కత్తిసాము, గోళీలు, బొంగరాలు, జిల్లం కోడి ఆటలను ప్రదర్శించారు.
ఈ సందర్భంగా గాలిపటాల పోటీ నిర్వహించి గెలిచిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం భోగిమంటలు వేసి ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సామంచి శ్రీనివాస్ మాట్లాడుతూ తెలుగువారి ఇష్టమైన పండుగ సంక్రాంతి ఒకటి అని, రైతులు ఏడాది పాటు కష్టపడితే ధాన్యలక్ష్మి ఇంటికి వచ్చే శుభ సందర్భంగా గ్రామీణ వాతావరణం లో ఆటపాటలు సంప్రదాయమైన మన సంస్కృతిని ప్రతిబింబిస్తాయిఅని తెలిపారు. పట్టణీకరణ వలన సెల్ ఫోన్లకు, టీవీలకు పరిమితం కాకుండా మైదానంలో ఆడుకోవాలని గాలిపటం ఎగురవేస్తే జీవితంలో సమస్యలు ఎలా అధిరోహించాలని తెలుస్తుందన్నారు. ఆటపాటలు ఆడడం వల్ల అందరితో కలిసి మెలిసి జీవించే విధానం అలవాటు ఇలాంటి ఆటపాటలను సంరక్షించి భావితరాలకు అందించడమే ఉత్సవ కమిటీ సంకల్పం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు పూకా విజయ్ కుమార్, కరాటే శ్రీనివాస్, గుండాల గోపీనాథ్ ,ఆర్ సి మునికృష్ణ, నరసింహాచారి, చెన్నం నవీన్, నవీన్ కుమార్ రెడ్డి ,హేమ కిరణ్, ఆనంద్, బాల భాస్కర్, నవీన్ ,జీవన్ ,వాసు, పొనగంటి భాస్కర్, చంద్ర శేఖర్, మల్లకుప్పం శేఖర్, సాయి ప్రసాద్, పార్థసారథి, రెడ్డి బాబు, దేవానంద్, ప్రిన్స్ బాబు, బుజ్జి, రోషన్, చెంగారెడ్డి పాల్గొన్నారు.

## ఘనంగా మురళీధర శర్మ వర్ధంతి సభ

**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్ :**
జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం పూర్వ కులపతి విరివింటి మురళీధర శర్మ రెండవ వర్ధంతి సభ విశ్వవిద్యాలయం అకాడమిక్ బిల్డింగ్ లో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జీఎస్ఆర్ కృష్ణమూర్తి విచ్చేసి మురళీధర శర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించి ఆయన సేవలను స్మరించుకున్నారు. విసి మాట్లాడుతూ మురళీధర్ శర్మతొట్ తనకున్న అనుబంధం ప్రత్యేకమైనదని, ఆయన ఎన్నో కార్యక్రమాలు చేసి సంస్కృత భాషాభివృద్ధికి పాటుపడ్డారని తెలియజేశారు. అంతేకాకుండా జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయ హోదా సంపాదించడంలో మురళీధర శర్మ కృషి అవిస్మరణీయమని కొనియాడారు. ఈ సందర్భంగా ఈ పుణ్యతిథిలో ఆయనను స్మరించుకోవడం నాకు కలిగిన గొప్ప భాగ్యంగా భావిస్తున్నాను అని వివరించారు. అనంతరం విశ్వవిద్యాలయం ఇన్చార్జి రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఆర్జే రమాశ్రీ మురళీధర శర్మ చిత్రపటానికి పూలమాలలు అర్పించి, నివాళులర్పించారు. ఆమె మాట్లాడుతూ మురళీధర శర్మ ఎంతో కష్టపడి విశ్వవిద్యాలయం అభ్యున్నతి కోసం అహర్నిశం పాటుపడ్డారని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి విశ్వవిద్యాలయంలోని విభిన్న విభాగాల ఆచార్యులు, బోధన-బోధనేతర సిబ్బంది, మురళీధర శర్మ శిష్య బృందం, ఆత్మీయులు, విద్యార్థులు, రీసెర్చ్ స్కాలర్స్, ఇతరులు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## ప్రత్యేక అలంకరణలో వన వేణుగోపాలస్వామి

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:**
మండలంలోని దేవరగుడిపల్లి-ఆడారెడ్డిపల్లి సమీపంలో వెలసి ఉన్న వన వేణుగోపాలస్వామిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. స్వామివారికి పాలాభిషేకం చేశారు. భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు అందుకున్నారు.
ఆంజనేయస్వామి విగ్రహానికి భక్తులు పూజలు చేశారు.



డాక్టర్ షేక్ ఫరిద్ బాబ చేతులమీదుగా

## సూర్య దినపత్రిక క్యాలండర్ అవిష్కరణ



**రేణిగుంట మేజర్ న్యూస్:** సూర్య దినపత్రిక క్యాలండర్ అవిష్కరించున ఏ.ఎంఏ జబ్బార్ ట్రస్ట్ అధినేత డాక్టర్ షేక్ ఫరీద్. శనివారం అయన కార్యాలయంలో తన సన్నిహితులతో సూర్య దినపత్రిక క్యాలండర్ అవిష్కరించి సూర్య దినపత్రిక యాజమాన్యానికి అభినందనలు తెలియజేశారు. ఆనంతరం రేణిగుంట పట్టణ ప్రజలకూ తన సన్నిహితులకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

## భోగి మంటలతో 33వ రోజుకు అంగన్వాడీలు సమ్మె



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** తమ న్యాయపరమైన డిమాండ్ల సాధన కోసం స్థానిక శ్రీకాళహస్తి ఐసిడిఎస్ కార్యాలయం వద్ద సిఐటియు, ఐఎఫ్టీయూ, ఏఐటీయూసీ అనుబంధ సంఘాల అంగన్వాడీ నాయకులు చేస్తున్న నిరవధిక సమ్మె శనివారం 33వ రోజుకు చేరుకుంది. శుక్రవారం అంగన్వాడి నాయకులతో రాష్ట్ర ప్రభుత్వం జరిపిన మలి దఫా చర్చలు కూడా విఫలం కావడంతో అంగన్వాడీలు భోగి మంటలు, ముగ్గులు వేసే తమ నిరసన తెలియజేశారు. సీఐటీయూ నాయకులు అంగేరి పుల్లయ్య, పెనగడం గురవయ్య,గంధంమణి, రేవతి, పుష్ప, సౌజన్య, రాజా, ఐఎఫ్టీయూ నాయకులు సక్కుభాయమ్మ, స్వర్ణ పాల్గొన్నారు.

## భోగి పండుగకు కట్టెలు సరఫరా

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం ప్రముఖ కట్టెలు వ్యాపారి చందర్రాజు గత 40 సంవత్సరాలు నుండి శ్రీకాళహస్తి పట్టణం అన్ని వర్గాల ప్రజలకు ఉచితంగా భోగి పండగ సందర్భంగా భోగి మంటలు వేయడానికి కట్టిలు ఉచితంగా పంపిణీ చేస్తున్నారు ఈ సంవత్సరం కూడా భోగిమంటలకు కట్టెలు సరఫరా చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 40 సంవత్సరాలుగా దేవాలయాలకు పేద ప్రజలకు భోగి మంటలు వేయడానికి కట్టెలు ఉచితంగా పంపిణీ చేస్తున్నాము అన్నారు, శ్రీకాళహస్తి నియోజకవర్గం ప్రజలు భోగభాగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని కోరారు.

# శ్రీకాళహస్తి జనసేన పార్టీ ఆధ్వర్యంలో ముగ్గులు పోటీలు

### మొదటి బహుమతిగా బంగారు కమ్మలు



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:**జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాలు మేరకు మన ఊరు మన ఆట కార్యక్రమంలో భాగంగా శనివారం జనసేన పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇన్చార్జి శ్రీమతి వినుత కోటా ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి పట్టణంలోని సిసి ఎన్ కళ్యాణ మండపంలో ముగ్గులు పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ ముగ్గుల పోటీల్లో శ్రీకాళహస్తి పట్టణం, తొట్టంబేడు మండలం నుండి పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు. ఈ ముగ్గుల పోటీల్లో విజేతలను నిర్ణయించే జడ్జిలుగా విజేత స్కూల్ ప్రిన్సిపాల్ ఉమా మధుకర్ సింగ్ , తొట్టంబేడు గవర్నమెంట్ హై స్కూల్ టీచర్ హేమ విచ్చేశారు. ఈ ముగ్గుల పోటీల్లో విజేతలుగా మొదటి బహుమతి పెద్ద కన్నలికి చెందిన జి.దయాని సాధించి బంగారు కమ్మలు పొందారు. రెండవ బహుమతి శ్రీకాళహస్తి పట్టణంకి చెందిన నారాయణ గాయత్రి సాధించి వెండి కుంకుమ భరిణె పొందారు. మూడవ బహుమతి శ్రీకాళహస్తి పట్టణంకి చెందిన యం.స్వరూప సాధించి మిక్సర్ గ్రైండర్ పొందారు. పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్క మహిళలకి కంటైనర్ బాక్స్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మండల అధ్యక్షుడు దండి రాఘవయ్య, పట్టణ ఇంఛార్జి తోట గణేష్, తొట్టంబేడు మండల ఇంఛార్జి పేట చంద్ర శేఖర్, ఐటీ కోఆర్డినేటర్ కావలి శివకుమార్, నాయకులు రవి కుమార్ రెడ్డి, జ్యోతి రామ్, పేట చిరంజీవి, రాజ్య లక్ష్మి, కవిత, శారద, గాయత్రి, సురేష్, రాజేష్, హేమంత్, జనసైనికులు గోపి, మని, బబ్లూ, తదితరులు పాల్గొన్నారు.

## పేద ముస్లిం యువతికి అండగా బొజ్జల కుటుంబం



**శ్రీకాళహస్తి, మేజర్న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం, 22 వవార్డు పరిధిలో యన్టీఆర్ నగర్లో ఇటీవల నిర్వహించిన ఇంటింటికి మీ బొజ్జల ఎన్నికలు ప్రచార కార్యక్రమంలో పాల్గొనడానికి విచ్చేసిన తెలుగుదేశం పార్టీ, శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇన్ఛార్జి బొజ్జల సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషితా రెడ్డిని ఆ ప్రాంతంలో నివాసముండే ఒక నిరుపేద ముస్లిం కుటుంబానికి చెందిన షేక్. బాబు షేక్. హసీనా దంపతులు కలిసి తమ కుమార్తె వివాహఏర్పాట్లులో తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులు తెలియజేశారు.

ఒక సగటు మహిళగా ఆ పేద కుటుంబం ఆర్థిక సమస్యను అర్థం చేసుకున్న రిషితా రెడ్డి, బొజ్జల సుధీర్ రెడ్డి దంపతులు, సదరు ముస్లిం కుటుంబం యువతి వివాహ ఖర్చుల నిమిత్తం పదివేల రూపాయలను వారి తల్లిదండ్రులకు వితరణగా ఆ వార్డు తెదేపా ఇంచార్జి నెమళ్ళూరు బుజ్జి, వార్డు అధ్యక్షులు పూల శేఖర్, బూత్ ఇంచార్జి చెంబేటి బాలయ్య, వార్డు కార్యదర్శులు నున్నా అనూష, షేక్. సులేమాన్ మరియు మెదూరు శివకుమార్ ద్వారా అందించారు. ఆ పేద కుటుంబ సభ్యులు తమ కుమార్తె వివాహానికి ఆర్థిక సహాయం చేసిన శ్రీమతి బొజ్జల రిషితా రెడ్డికి బొజ్జల సుధీర్ రెడ్డికి మరియు బొజ్జల కుటుంబానికి కృతజ్ఞతలు తెలియజేశారు. తాము ఎప్పటికీ ఆ కుటుంబానికి ఋణపడి ఉంటామని, ఆ కుటుంబం అల్లా దీవెనలతో సుఖసంతోషాలతో ఉండాలనీ ప్రార్థించారు.

## కాసరం ఎస్.టి కాలనీ వాసులకు ఇంటి పట్టాలు పంపిణీ

- తొట్టంబేడు మండల ఇంఛార్జి బియ్యపు శ్రీపవిత్ర రెడ్డి



**తొట్టంబేడు, మేజర్ న్యూస్:** తొట్టంబేడు మండలం, కాసారం ఎస్టి కాలనీ చెందిన నిరుపేదలు 11 మందికి పట్టణ వైఎస్ఆర్సిపి కార్యాలయంలో ఎమ్మెల్యే బియ్యపు మధుసూధన్ రెడ్డి ఆదేశాల మేరకు శ్రీపవిత్ర రెడ్డి బియ్యపు వారికి ఇంటి పట్టాలని అందజేశారు. అనంతరం సొంతింటి పట్టాలు అందుకున్న లబ్ధిదారులు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలు నిరీక్షిస్తున్న మా బాధను అర్థం చేసుకొని నేడు మన ఎమ్మెల్యే బియ్యపు మధుసూధన్ రెడ్డి సొంత ఇంటి కలని నెరవేరుస్తూ ఈరోజు మాకు పట్టాలను అంధచేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా సేవాదళ్ అధ్యక్షులు ఢిల్లీ బాబు, ఎంపీటీసీ గురుమూర్తి, శంకరయ్య, పాండు తదితరులు పాల్గొన్నారు.

